# కేవలోహమ్

విశోక ఆనన్దమయో విపశ్చిత్
స్వయం కుతశ్చిన్న బిభేతి కశ్చిత్,
నాన్యోఽస్తి పన్థా భవబన్ధ ముక్త్యై
వినా స్వతత్త్వావగమం సుసూక్ష్మకమ్.

*శోకములేనివాడు, ఆనందమయుడైన విద్వాంసుడు, ఏవిషయమునను భయము చెందడు. అత్యంతసూక్ష్మమగు ఆత్మజ్ఞానముగాక సంసారబంధము నుండి ముక్తినొసగే మార్గము వేరులేదు.*

నిత్యం విభు సర్వగతం సుసూక్ష్మం
అన్తర్బహిః శూన్య మనన్య మాత్మనః,
విజ్ఞాయ సమ్యక్ నిజతత్త్వమేతత్
పుమాన్ విపాప్మా విరజో విమృత్యుః

*నిత్యమును, సర్వాంతర్యామియును, సర్వగతమును, సుసూక్ష్మమును, భేదములేనిది అగు ఆత్మ స్వరూపమును చక్కగ తెలిసికొనిన పురుషుడు, పాపమును, రజస్సును వదలి మృత్యుంజయుడవుతాడు.*

బ్రహ్మాభిన్నత్వవిజ్ఞానం భవమోక్షస్య కారణమ్,
యేనాద్వితీయమానన్దం బ్రహ్మ సమ్పద్యతే బుధైః

*'అహం బ్రహ్మాస్మి' అనే జ్ఞానమే సంసారముక్తికి దోహదము చేస్తుంది. విజ్ఞులు ఈ జ్ఞానము వల్లనే అద్వితీయానందస్వరూపుడగు బ్రహ్మమును పొందుచున్నారు.*

బ్రహ్మభూతస్తు సంసృత్యై విద్వాన్నావర్తతే పునః,
విజ్ఞాతవ్య మతః సమ్యగ్ బ్రహ్మాభిన్న త్వమాత్మనః

*బ్రహ్మమునెరిగి బ్రహ్మమైనవాడు తిరిగి సంసారకూపమున పడడు. కనుక ఆత్మ, బ్రహ్మ రెండూ ఒకటే.*

యదిదం సకలం విశ్వం నానారూపం ప్రతీత మజ్ఞానాత్,
తత్సర్వం బ్రహ్మైకం ప్రత్యక్షాశేషభావనాదోషమ్

*అజ్ఞానాంధకారము వల్ల విశ్వమంతా నానారూపాలుగా కనబడుతుంది కాని యిది యంతయు బ్రహ్మమే. భేదభావనాదోషముచేత బ్రహ్మమే యిట్లు గోచరిస్తోంది.*

మృత్ కార్యభూతోఽపి మృదోన భిన్నః
కుమ్భోఽస్తి సర్వత్ర తు మృత్ స్వరూపాత్,
న కుమ్భరూపం పృథగస్తి కుమ్భః
కుతో మృషాకల్పిత నామమాత్రః.

*మట్టితో చేయబడిన వస్తువులు మట్టికంటే భిన్నమైనవికావు. సర్వావస్థల యందు మన్నుగాక కుండ యను మరొక వస్తువు లేదు. కనుక కుండ యను నది మిథ్య - మన్నుయందు కల్పించబడినది.*

కేనాపి మృద్భిన్నతయా స్వరూపం
ఘటస్య సన్దర్శయితుం న శక్యతే,
అతో ఘటః కల్పిత ఏవ మోహాత్
మృ దేవ సత్యం పరమార్థభూతమ్.

*మన్నుకంటే వేరైన కుండను దర్శింపలేము. అజ్ఞానవశముననే మట్టియందు కుండకల్పితమగుచున్నది. కుండ మిథ్య, మట్టియే సత్యమును, పరమార్థమును అగుచున్నది.*

సద్ బ్రహ్మ కార్యం సకలం సదేవ
తన్మాత్రమేత న్న తతోఽన్యదస్తి,
అ స్తీతి యో వక్తి నతస్య మోహో
వినిర్గతో నిద్రితవత్ ప్రజల్పః.

*బ్రహ్మము సద్రూపము, కార్యము బ్రహ్మస్వరూపము. బ్రహ్మముకంటే వేరైనదేది లేదు. బ్రహ్మముకంటే వేరగు సత్యవస్తువు వుందనే వానిమాటలు నిద్రితుని ప్రేలాపము వంటిది. అట్టి వానికి మోహమింకను తొలగనట్లే.*

ఇతి శ్రీ శంకర భగవత్పూజ్యపాద విరచిత కేవలోఽహమ్ ॥